లక్ష్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులు పొట్టి శ్రీరాములు

అమరజీవి పొట్టి శ్రీరాములకు కలెక్టర్, జేసీ ఘన నివాళి

విశాలాంధ్ర-విజయనగరం: అమరజీవి పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగ మూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడు, మహనీయుడు అని సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్ ఆడిటోరియంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కలెక్టర్ సూర్యకుమారి, జె.సి మయూర్ అశోక్, డి.ఆర్.ఓ గణపతి రావు తదితరులు పుష్పాంజలి ఘటించారు. అనంతరం జె.సి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 న జన్మించి 1952 డిసెంబరు 15న అమరులయ్యారని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్షచేసి ప్రాణాలర్పించి, అమరజీవియైన మహాపురుషుడని, ఆయన త్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం 1956 నవంబర్1 న ఏర్పడిందని అన్నారు. పొట్టి శ్రీరాములు 1930 లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడని, తర్వాత మళ్ళీ 1941-42 సంవత్సర కాలంలో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడంవల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడన్నారు. ఆంధ్రులకు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణ భూతుడైనవారని, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశ యాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. డి.ఆర్.ఓ గణపతిరావు మాట్లాడుతూ మహ నీయుల జయంతి వర్ధంతి కార్యక్ర మాల ద్వారా వారి జీవిత విశేషాల నుండి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో దేశ భక్తితో మెలగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి యశోధన రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర -జామి: భాషా ప్రయుక్త రాష్ట్రంగా తెలుగు రాష్ట్రం ఏర్పాటుకై తన ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జామి బజార్ సెంటర్ లో వున్న అయన విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు విన్నకోట సీతారామయ్య, కార్యదర్శి పసుమర్తి శ్రీని వాసరావు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు విన్నకోట సీతారామయ్య మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ దీక్షచేసి తన ప్రాణాలను అర్పించారని, అయన ఆశయాల సాధనకు మనం అందరం కృషిచెయాలన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి పసుమర్తి శ్రీనివాసరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు తీగెల సతీష్ కుమార్, కార్యదర్శి కాపుగంటి రంజిత్ కుమార్, మరియు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

హాల్ టికెట్ పేరుతో అధిక ఫీజులు వసూళ్లు

సంబంధిత యాజమాన్యాలపై చర్యలకు ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: డిగ్రీ విద్యార్థులు నుండి కొంతమంది విద్యా సంస్థల యాజమాన్యాలు ఫీజులు 15 వేల నుండి 20 వేల వరకు విద్యార్థుల నుండి ఫీజు లు వసూలు చేస్తున్నారని ఫీజులు చెల్లిం చని విద్యార్థులకు పరీక్షలకు వెళ్లకుండా హాల్ టికెట్లు ఇవ్వమని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అటువంటి యాజమాన్యాలపై సంబంధిత విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి బోను రవికుమార్ డిమాండ్ చేశారు. స్థానికంగా ఉన్న డిగ్రీ కళాశాలలు విద్యార్థుల నుంచి సుమారుగా 15 వేల రూపాయలు నుంచి 20వేల వరకు డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విద్యా దీవెన వసతిదీవెన పడనప్పటికీ మొత్తం ఫీజు చెల్లించాలని కాలేజీ ల యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని . ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలు రాయడానికి హాల్ టికెట్లు ఇస్తామని చెప్పి విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. రికార్డులు పేరు ఫీజుతో ఐదు వందలు రూపాయలు వసూలు చేశారని డబ్బులే లక్ష్యంగా విద్యార్థుల నుండి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లోపం వల్లనే ఇలా జరుగుతుందని ఆరోపించారు. విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా రికార్డుల పేరుతో 500 రూపాయలు చొప్పున వసూ లు చేసిన ఆయా కాలేజీ యాజమాన్యాల పైన విద్యాశాఖ అధికా రులు ప్రత్యేక దర్యాప్తు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలనిలేనియెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

రాష్ట్ర న్యాయశాఖ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కృష్ణారావు ఎన్నిక

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్ర న్యాయ శాఖ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా స్థానిక కోర్టులో నాలుగో తరగతి ఉదో ్యగైన నిడదానా కృష్ణారావును రాష్ట్ర న్యాయశాఖ 4వ తరగతి ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు రామరాజు చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులు ఎన్నికైనట్లు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నిడదన ఎన్నిక కావడంతో విజయనగరం జిల్లా ఏపీ ఎన్జీవో సంఘం నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఈ.శ్రీనివాసరావు, ఎ.చంద్రశేఖరరావు, బొబ్బిలి కోర్టు సీనియర్ సూపరిండెంట్ అల్లు ప్రభాకర్ మరియు న్యాయ శాఖ అధికారులు, సిబ్బంది నిడదాన కృష్ణారావుకు ప్రత్యేక అభినంద నలు తెలిపారు.రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నిడదన కృష్ణారావు గురువారం బొబ్బిలి కోర్టువద్ద విలేకరులతో మాట్లాడుతూ జ్యుడీషియల్ నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సంఘ నాయకులు సిబ్బంది సహకారాలు అందించాలని కోరారు.

సీతం, డాక్టర్ రెడ్డీస్ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : సీతం ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సీతం మరియు డాక్టర్ రెడ్డీస్ సంయుక్తంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమంను సీతం కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి శశిభూషణరావు మరియు రెడ్డిస్ ల్యాబ్ సీనియర్ సంచాలకులు శ్రీ కే వి ఎస్ ఎన్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిక చేసిన 65 మంది అభ్యర్థులకు 45 రోజుల పాటు శిక్షణను ఇచ్చి తరవాత డాక్టర్ రెడ్డీస్ లో ఉపాధి కల్పిస్తారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం యువత ని ప్రోత్సహించి కమ్యూనిటీ డెవలప్మెంట్ ఇంక్లూషన్ కార్యక్రమం కింద వారిని డాక్టర్ రెడ్డీస్ లోకి చేర్చుకొని వారికీ మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం.సీతం కళాశాల డైరెక్టర్ డా. మజ్జి శశిభూషణ రావు అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్యక్రమం 45 రోజుల పాటు కొనసాగుతుంది అని, ప్రతి విద్యార్థి ఇది దేవుడిచ్చిన అవకాశం గా భావించి శ్రద్ధ తో ప్రతి అంశం నేర్చుకొని డాక్టర్ రెడ్డీస్‌లో ఉపాధి సంపాదించాలని అన్నారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు అభివృద్ధి వైపు అడుగులు వేయాలని సూచించారు.డాక్టర్ రెడ్డీస్ సంచాలకులు కే వి ఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ శిక్షణా అనంతరం పరీక్ష నిర్వహించి అందులో అర్హత సంపాదించి న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రెడ్డీస్ ల్యాబ్ సిబ్బంది సీతం కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. 45 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని సీతం ఉద్యోగ శిక్షణ అధికారి బికే రావు స్వయంగా పర్యవేక్షిస్తారు.

యువతను పెడదారి పట్టించే విధంగా ఉన్న రాంగోపాల్ వర్మ వ్యాఖ్యలకు ఏపీ మహిళా సమాఖ్య ఖండన

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విద్యార్థులు చదువుకొని బాగుపడతారని నా దృష్టిలో అయితే లేదు. స్వర్గంలో రంభ, ఊర్వశి, మేనక ఉంటారో లేదో తెలియదు. అందువలన ఇప్పుడే.. ఇక్కడే అందరూ ఎంజాయ్ చేయండని ఒళ్ళు బలిసి కొవ్వెక్కి కొట్టుకుంటున్న డైరెక్టర్ రాంగోపాల్ వర్మ వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు మద్ది మాణిక్యం తీవ్రంగా ఖండించారు. రాంగోపాల్ వర్మ మాటలు, చేష్టలు విద్యార్థులను యువతను పెడదారి పట్టించే విధంగా ఉన్నాయని ఆక్షేపించారు. ఈయన కొవ్వెక్కి కొట్టుకుంటుందన్నది కాక సమాజాన్ని ఏంచేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. వర్మ మాటలను, వెకిలిచేష్టలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో చెప్పులదండతో సన్మానం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు మద్ది మాణిక్యం, ప్రధాన కార్యదర్శి షేక్ చాంద్ బీబీ, సభ్యులు ఆదిమూలం పార్వతి, ఉమ, లక్ష్మీ, సత్య తదితరులు హెచ్చరించారు.

జన సైనికులకు, వీర మహిళలకు నాగమాధవి ప్రత్యేక కృతజ్ఞతలు

విశాలాంధ్ర -భోగాపురం. నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ నాగమాధవి లోకం గురువారం నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు, జనసైనికులకు, వీర మహిళలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తలపెట్టిన ఛలో మచిలీపట్నంలో జరిగిన జనసేనపార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతంచేసిన కార్యకర్తలకు మహిళలకు చేసిన నాయ కులకు, సైనికులకు, వీర మహిళలకు ధన్యవాదాలు తెలియ జేశారు. పవన్ ఆశయాలను ప్రతి జనసైనికుడు కృషి చేయాలని కోరారు.

హాస్పిటల్ శానిటేషన్, సెక్యూరిటి, సుపర్‌వైజర్ల సమస్యలు పరిష్కరించనిచో పోరాటం ఉధృతం

2వ రోజు దీక్షల్లో ఎఐటియుసి హెచ్చరిక

విశాలాంధ్ర విజయనగరం క్రైం : హాస్పిటల్లో పని చేస్తున్న శానిటేషన్, సెక్యూరిటి, సుపర్వైజర్లు జీఓ ల ప్రకారం పెరిగిన జీతాలు ఏరియర్స్ తో సహా చెల్లించి సమస్యలు పరిష్కారం చేయకపోతే శాంతియుతంగా చేస్తున్న పోరాటాన్ని ఉధృతం చేస్తామని 2 వ రోజు కొనసాగుతున్న నిరసన దీక్షల్లో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ హెచ్చరించారు. గురువారం ఉదయం యూనియన్ పిలుపుమేరకు గత 15 రోజులుగా జరుగు తున్న పోరాట కార్యాచరణలో భాగంగా విజయనగరం ప్రభుత్వం సర్వజన ఆసుపత్రి వద్ద 15 నుంచి 18వ తేదీ వరకు నిరసన దీక్షలు మొదలు పెట్టారు. 2వ రోజు దీక్షా శిబిరాన్ని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ప్రారంభించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాయి రమణమ్మ, బుగత అశోక్, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లా యిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ. రాములు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కాళ్ళ కృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు బూర వాసు లు సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా బుగత అశోక్ మీడియాలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో గత 14 రోజులుగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యమాలు చేస్తుంటే కాంట్రాక్టర్లు, జిల్లా వైద్యాధికారులు కనీసం స్పందించకుండా మొండివైఖరితో ఉంటారా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. పెరిగిన జీతాలు అడిగితే ఉద్యోగాలు తీసేస్తామని బెదిరింపులకి పాల్పడటం దుర్మార్గ మన్నారు. ఉద్యోగాలు ఎవరైతే తీసేస్తారో వారి ముందే ఆమరణ నిరాహారదీక్ష నేను సిద్ధమని హెచ్చరించారు. తెలంగాణా రాష్ట్రంలో ఉన్న టివిటి గ్రూప్స్ కాంట్రాక్టరు వెంకటేశ్వరరావు ని విజయనగరం రప్పించి సమాధానం చెప్పించమని అడిగితే ఎందుకు రప్పించలేక పోతున్నారని మండిపడ్డారు. కాంట్రాక్టరుకి మీకు మధ్య లాలూచీ ఏంటి అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఫేస్ రికగ్నైజింగ్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్) అంటే సెల్‌ఫోన్ల ద్వారా హాజరు విధానాన్ని బలవంతంగా అమలు చేసి ఇప్పటికే చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న వారి బ్రతుకులు బుగ్గిపాలు చేస్తారా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. సమస్యలు పరిష్కరం అయ్యేవరకు మా పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహారాజా ఘోషా, రాజాం, గజపతినగరం హాస్పిటల్స్ నుంచి శానిటేషన్, సెక్యూరిటి, పెస్ట్ కంట్రోల్ మరియు సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

గ్రౌండ్ ట్రూతింగ్ పనులు తహశీల్దార్ పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో గురువారం తాసిల్దార్ డీ.రాజేశ్వరరావు 'వైఎస్సార్ శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం' లో భాగంగా తెర్లాం మండలము నెమలాం గ్రామ రెవెన్యూ గ్రామ పరిధిలో జరుగుతున్నటువంటి గ్రౌండ్ ట్రూతింగ్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా తాసిల్దారు మాట్లాడుతూ సర్వే టీము తప్పకుండా రైతుల సమక్షంలోనే వారి వారి పొలాలను కొలతలు తీసుకోవాలని మరియు అప్పగించిన పనిని ప్రభుత్వ నిబంధన మేరకు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతీ రైతు కూడ తమ పొలాలు దగ్గరకు సర్వే టీమ్ వచ్చినప్పుడు వారి యొక్క ఆధార్ నెంబర్ మరియు మొబైల్ నెంబర్ తీసుకువచ్చి సర్వే టీమ్ కు అందచేసి సహకరించవలసిందిగా రైతులను కోరారు.

విజేతలకు సెట్విజ్ సీఈఓ బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-చీపురుపల్లి : విజయనగరం యువజన సర్వీసుల శాఖ (సెట్విజ్) ఆశయ సంస్థ వారి పర్యవేక్షణలో గురువారం బహుమతుల ప్రదానం జరిగింది. చీపురుపల్లి అంజనేయపురం అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు భాగంగా చైతన్య యోగా సెంటర్ ఆవరణలో మహిళా యోగా నిపుణులు గవిడి సుజాత పర్యవేక్షణ లో మహిళలకు ఆటలు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సెట్విజ్ సీఈఓ బి.రామగోపాల్ హాజరయ్యారు అయన మాట్లాడుతూ. మహిళలు దేశ నిర్మాణం, జాతీయ సమగ్రత, శాంతి, సామరస్యాన్ని నిలబెట్టడంలో గొప్ప పాత్ర పోషిస్తున్నారని నేడు మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తున్నారని క్రీడాలు ద్వారా మానసిక ఆరోగ్యంతో పాటు, యోగా నేర్పిస్తున్న నిర్వహాక్కులను అభినందించారు. అనంతరం పోటీలో గెలుపొందిన విజేతలకు మెమొంట్ లు సర్టిఫికెట్ ప్రదానం చేసారు. కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ సిబ్బంది మహిళలు నంస్థ సభ్యులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల : క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని టిబి సూపర్ వైజర్ వీ ంా ఎెా ్వ వి ు వెల్లడించారు. నెల్లిమర్ల మండలం కొండవెలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పూతికపేట, నారాయణ పట్నం గ్రామాలలో గురువారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ లక్షణాలు ఉన్నట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, యుపిహెచ్ సి, సిహెచ్ సిలో తనిఖీలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తేజశ్విని, భారతి, ఆశలు పాల్గొన్నారు.

కళ్ళు లేని జీవితం సర్వం చీకటిమయం

విశాలాంధ్ర- చీపురుపల్లి: మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థలి ఆధ్వర్యంలో, గరివిడి లైన్స్ కంటి ఆసుపత్రి వారితో ఉచిత నేత్ర వైద్య శిబిరం కు 63 మంది రాగా 52 మంది ఆపరేషన్లకు తీసుకు వెళ్లడం జరిగింది. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరము కు విజయనగరం ఓం శాంతి జోన్ న్చార్జ్ బికే అన్నపూర్ణ అక్కయ్య గారు చీపురుపల్లి జోన్ ఇంచార్జ్ బి కే శాంతి, ఢిల్లీ ఓఆర్సి నివాసి బి కే శ్రీను, వంగవీటి పేట ఎంపీటీసీ రామదాసు గారు, గ్రామ పెద్దలు మరియు బివి గోవిందరాజులు మానవిత అధ్యక్షులు పాల్గొన్నారు.

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపు కోట : రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ఉదయం 8.30 గంటల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి.. ఎమ్మెల్సీ రఘురాజు మాట కలిపి ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నట్టు సమాచారం. వీరి భేటీ జరిగిన సమయంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్, ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కుంభా రవిబాబు ఉన్నారు.

పార్వతీపురం మన్యం

చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు...

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం: ఆంధ్ర రాష్ట్ర అవతరణకు అమరజీవిఅయిన పొట్టిశ్రీరాములు చిరస్మరణీయుడని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధన కోసం అహర్నిషలు కృషి చేసి ఆంధ్రరాష్ట్ర ఆవిర్భానికి శ్రీకారం చుట్టిన వ్యక్తి అమరజీవి పొట్టిశ్రీరాములని కొనియాడారు. ఆంధ్రుల చిరకాల స్వప్నమైన రాష్ట్ర ఏర్పాటుకోసం ఆమరణ నిరాహారదీక్షచేసి ప్రాణత్యాగం చేసిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములని అన్నారు.ఆయన త్యాగం అజరామరం అన్నారు. ఆయన చేసిన త్యాగం ఫలితంగా దేశవ్యాప్తంగా భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఆవిర్భావానికి కారణం అయిందని, దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు ప్రయోజనం పొందారని ఆయన వివరించారు.సమాజ సేవలో నిరంతరం భాగస్వామ్యం అవుతూ సామాజిక రుగ్మతలను రూపుమాపుటకు నిరంతరం కృషి చేశారని అన్నారు. అమరజీవి అడుగుజాడలలో నడవాలని, ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, ముఖ్య ప్రణాళికా అధికారి పి. వీర రాజు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి యు.సాయికుమార్, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి ఆర్. ఉమామహేశ్వర రావు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలు జయమణి

పార్వతీపురం: ఆంధ్ర రాష్ట్ర అవతరణలో పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్షచేసి ప్రాణత్యాగం చేసి మనకు రాష్ట్రం రావడానికి కారణం అమహనీయుడేనని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలు,పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే సవరపు.జయమణి అన్నారు.గురువారం ఆయన జయంతిని పురస్కరించుకొని ఆయనకు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆయన త్యాగ ఫలితమే నేడు ప్రాంతీయ భాషలు మాట్లాడే ప్రాంతాల బట్టి రాష్ట్రాలు విభజన జరిగిందన్నారు. అటువంటి మహనీయుల త్యాగ ఫలితమే నేడు మనం స్వేచ్ఛగా ఉంటున్నామని తెలిపారు. గాంధీజీ అడుగు జాడల్లో నడిచిన మహోన్నత వ్యక్తని కొనియాడారు.



పాలకొండ: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా గురువారం శాఖా గ్రంధాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి గ్రంధాలయ అధికారి గణేష్‌బాబు ఆద్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీజీఈఏ నాయకులు బి. భరత్ భూషణ్‌రాజు, లంబూరు సర్పంచ్ తిర్లంగి ఉపేంద్ర కుమార్, అవార్డు కౌన్సిలర్ బి. కాంతారావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం, తెలుగు ప్రజల బాగుకోసం ఎనలేని త్యాగాలు చేశారని అన్నారు. 57 రోజులపాటు నిరాహార దీక్ష ప్రారంభించి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని కొనియాడారు. ఆయన మార్గం నేటి, తరానికి భావితరానికి అవసరమని అన్నారు. కార్యక్రమంలో మధుసూదనరావు, ఈశ్వరరావు, గోవిందరావు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి.

విశాలాంధ్ర-సీతంపేట: తురాయిపువలసలో నివాసం ఉంటున్న సవర రామారావు 35 గురువారం కుటుంబ సభ్యుల తో తగాదాలు పడి చనికావేశంలో పురుగులు మందు సేవించి మృతి చెందాడని ఎస్ఐ నీలకంటారావు తెలిపారు. మృతుడికి భార్య శాంతి, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలియజేశారు, సీతంపేట గ్రామంలో అందరితో సరదాగా, సంతోషంగా ఉండేవాడని గ్రామాల్లో జరిగే పండుగలు, శుభకార్యాలలో లైటింగ్ కట్టుకుంటూ జీవించేవాడు, ఈ సంఘటన తెలిసి గ్రామస్తులు చాలా బాధపడ్డారు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి పాలకొండ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిమిత్తం పంపించడం జరిగింది తెలిపారు.

మాస్ కాపీయింగ్ పాల్పడితే కటిన చర్యలు

విశాలాంధ్ర-సీతంపేట: ఐటీడీఏల గల ఏపీఆర్జేసీ బాలురు కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి నవ్య తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాసుకోవాలని మాస్ కాపీయింగ్ పాల్పడవద్దని ఎవరైనా ఆ విధంగా చేసిన ఎడల కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు.

బుడ్డిపేట జగనన్న లే అవుట్ లో విద్యుత్ లైన్లు ఏర్పాటు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పెదబోగిలి మేజర్ పంచా యతీ పరిధిలోని బుడ్డిపేట గ్రామంలో జగనన్న లేఅవుట్ వద్ద సంబం ధించి విద్యుత్ లైను మరియు ట్రాన్స్ఫార్మర్, వీధిలైట్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ కోట్ల సోమేశ్వరరావు, లైన్మెన్ సింహాచలం, జూనియర్ లైన్మెన్ కర్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు వారంతా కృతజ్ఞతలు తెలిపారు.

నేటి చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ ఫెడరేషన్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, పర్మనెంట్ కార్మికుల సమస్యలపై శుక్రవారం కార్మికులతో కలిసి చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు జీవి రమణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగాల పర్మినెంటు, సంక్షేమ పథకాలు అమలు,ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ మరియు రిస్క్ అలవెన్స్, క్లాప్ ఆటోడ్రైవర్లకు 18,500 జీతం, పర్మినెంట్ కార్మికులకు జిపిఎఫ్ అకౌంట్స్ హెల్త్ కార్డులు, ప్రమోషన్స్ డిమాండ్ల సాధనకై ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో శంకర్రావు,మామిడి శివ,నాగవంశం నిర్మల,బంగారి రాజేష్ ,మామిడి శివ ప్రసాద్ మల్లేష్ తాతబాబు చిన్నికృష్ణ నాగరాజు,ఉమా,రాజేష్ ,శ్రీనివాసులు పాల్గొన్నారు.

వేసవి తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్.జవహర్ రెడ్డి

విశాలాంధ్ర- పార్వతీపురం : వేసవి తీవ్ర తపై అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్.జవహర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాతావరణశాఖ సూచనల మేరకు వేసవితీవ్రత ఎక్కువగా ఉంటుందని, అందుకనుగుణంగా జిల్లా స్థాయి ప్రణాళికలు సిద్ధంచేయాలని ఆదేశించారు. రేయింబవళ్లు పనిచేసే కంట్రోల్ రూం ఏర్పాటుచేయాలని సూచించారు. నిరంతరం పర్యవేక్షణ చేయాలని, అందుకు ఒకనోడల్ అధికారిని నియమించాలని చెప్పారు. అవసరమగు ప్రదేశాలు గుర్తించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, మందులు సిద్దంగా ఉంచాలన్నారు. పాఠశాలల పనివేళలు మార్పువంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధిహామీ పనిప్రదేశాల్లో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు ఉంచాలని తెలిపారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. విద్యుత్ సరఫరా సమర్ధవంతంగా చేయుటకు విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో వాలంటీర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. గృహ నిర్మాణపనులు గూర్చి అదనపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ గృహాల దశల మార్పు పనులలో పార్వతీపురం మన్యం జిల్లా మంచి ప్రగతి కనబరిచిందని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ , పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్. కృష్ణా జి, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఏ. ఈశ్వర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా మత్స్య శాఖ అధికారి వేమూరి తిరుపతయ్య, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజ కుమార్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి యు.సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక బృందాలు పాఠశాల తనిఖీలు ముమ్మరం చేయాలి

విశాలాంధ్ర-కురుపాం: నాడు.. నేడు పాఠశాలలు పర్యవేక్షణ బాధ్యత అప్పగించిన సచివాలయ సిబ్బంది పాఠశాలలు తనిఖీ ముమ్మరం చేయాలని ఇన్చార్జి ఎంపీడీవో పి.నాగేశ్వరరావు ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయాలు సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాన్స్టిట్యూషనల్ రిథమ్ ఏప్ లో పాఠశాలలు తనిఖీ లో గుర్తించిన సమస్యలు నమోదు చేసి సకాలంలో పరిష్కారం చేయాల్సిన బాధ్యత వెల్ఫేర్ అసిస్టెంట్ ,మహిళా సంరక్షక కార్యదర్శి ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ ,ఎఎన్ఎం పై ఉందని అన్నారు. విరివిగా సందర్శించడం ద్వారా ఎక్కడ సమస్యలు లేకుండా సౌకర్యవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎన్.సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

బైక్‌లు ఢీకొని ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-బెలగాం: మోటార్ సైకిళ్ళు ఢీకొని ముగ్గురకు గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొమరాడ మండలం మాదలింగి గ్రామానికి చెందిన రాగాల సంతోష్ కుమార్ తన స్నేహితుడు దొనక మోహన్ తో కలసి మోటార్ సైకిల్ పై చినమేరంగి గ్రామం వెళ్తుండగా పాత తొడుము గ్రామం దాటిన తరువాత గుంట్రెడ్డి త్రినాధ పొలం వద్దకు చేరుకొనే సరికి వెనుక నుండి మోటార్ సైకిల్ పై వస్తున్న వ్యక్తి ఢీ కొట్టడంతో ముగ్గురకు గాయాలయ్యాయి. వెంటనే తీవ్ర గాయాలైన సంతోష్ కుమార్ 108 వాహనం ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి రాగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

బంజుకుప్ప లో మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర-కొమరాడ: బంజుకుప్పలో మెడికల్ క్యాంప్ మండలంలో చిన్న కేర్జల పంచాయతీలో గురువారం బంజుకుప్ప గ్రామంలో కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రపరిధిలో ఉన్న ఆ గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు ముందుగా గ్రామంలో ఉన్న ప్రజల్లో వైద్య పరీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యాధికారి అరుణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీలు, వయసు పై పడ్డవారు రానున్న రెండు నెలలు ఎండల తీవ్రత ఉంటుందని జాగ్రత్తలుపాటించాలన్నారు గ్రామంలో ఉన్న అంగన్వాడి పిల్లలను, స్కూల్లో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పీహెచ్ ఎన్ విజయ్ కుమారి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

నేలకొరిగిన భారీ వృక్షం...వ్యక్తి కి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం-గుమ్మలక్ష్మీ పురం ప్రధాన రహదారిపై పి.ఆమిటి జంక్షన్ ఆనుకుని భారీ వృక్షం నేలకూలింది. అదే సమయంలో రహదారి లో బైక్ పై ప్రయాణం చేస్తున్న వ్యక్తి పై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. బాదితుడు జియ్యమ్మవలస మండలం కన్నపుదొరవలసకు చెందిన వ్యక్తి గా గుర్తించారు. గుమ్మలక్ష్మీ పురం సామాజిక ఆరోగ్య కేంద్రం నకు తరలించీ వైద్య సేవలు అందించారు. ఎల్విన్ పేట ఎస్ ఐ షణ్ముఖ రావు సంఘటన స్థలాన్ని చేరుకునీ రహదారి మధ్య లో పడిన వృక్షం ను తొలిగించి రవాణా కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ప్రధానంగా ఇంటర్ పరీక్షలు కు సకాలంలో విద్యార్థులు హాజరయ్యేందుకు ఆయన చేసిన ప్రయత్నం ను అంతా అభినందించారు.

పొట్టి శ్రీరాములుకు ' భారతరత్న ' ప్రకటించాలి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: అమరజీవి పొట్టి శ్రీరాము లు జయంతి సందర్భంగా స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి మరియు అమరజీవి ఫౌండేషన్ అధ్యక్షుడు ఆలవెల్లి శేఖర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు నిరాహారదీక్ష చేసి అశువులు బాసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. వారికి భారత ప్రభుత్వం ' భారతరత్న ' బిరుదు ప్రకటన చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజధానిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని నెలకొల్పాలని డిమాండు చేశారు.మరో ముఖ్యఅతిథి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కుమ్మరిగుంట శ్రీనివాసరావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు రాష్ట్రం కోసం నిద్రాహారాలు మాని తన ప్రాణాలను పణంగా పెట్టారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు జయంతి రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నందులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, డెప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తదితరులుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సెక్రెటరీ సముద్రాల నాగరాజు, కోశాధికారి డిమ్స్ రాజు, వెత్స సత్యన్నారాయణ మూర్తి, ఎం.సి.హెచ్.గుప్త, బలభద్రుని నానాజీ, సీతారామయ్య శెట్టి,కందుల సంతోష్, గుంపిన నారాయణరావు, ఏ.వి.కృష్ణారావు, కూనుమంచి వెంకటరావు, విజ్జపు వెంకట శ్రీనివాసరావు, ఉపేంద్ర,గూడూరు నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ, సాతి స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా పార్వతీపురం సబ్ జైల్‌లో హెచ్.ఐ.వి/ఎయిడ్స్, సుఖవ్యాధు లపై గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమములో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్ మరియు లెప్రసి) డా. శ్యామ్ కుమార్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ తమ జీవితాలలోనికి రాకుండా జాగ్రత్తలు తగు తీసుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉండుటకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని ప్రతి ఒక్కరూ నమ్మాలని సూచించారు. జిల్లాప్రోగ్రామ్ మేనేజర్ పి.బాలాజీ హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో సబ్ జైల్ సూపరింటెండెంట్ అప్పలనారాయణ, ఐసిటిసి కౌన్సిలర్ కృష్ణమూర్తి, జిల్లా ఆసుపత్రి సుఖవ్యాధి చికిత్సకేంద్రం కౌన్సెలర్ యు. రామారావు, సాతి ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ ఎస్. మేనక తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు నిమిషం నిబంధన ఎత్తివేయాలి

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సామల

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఒక్క నిమిషం నిబంధనను అమలు చేయడం చాలా అన్యాయమని, ప్రభుత్వం వెంటనే ఈ నిబంధ నను ఎత్తివేయాలని ఏపీ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం డిమాండ్ చేశారు. ఇంటర్మీ డియట్ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు అత్యధిక శాతం మంది గ్రామాల నుండి దూరంగా ఉండే పట్టణాల్లో గల పరీక్షా కేంద్రాలకు రావడం జరుగు తుందన్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల నుండి సకాలంలో బస్సు సౌక ర్యం, రవాణా సౌకర్యం దొరకని పరిస్థితి ఉంటుందన్నారు. అయితే, ఇవేమీ పట్టిం చుకోకుండా పరీక్షా కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమ తించకూడదని ప్రభుత్వం నిబంధన విధించడం చాలా అన్యాయమ న్నారు. సంవత్సరం కాలం పాటు కష్టపడి చదువుకున్న విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒక్క నిమిషం ఆలస్యానికి ఏకంగా పరీక్షలు రాయకుండా చేయడం ఎంత మాత్రం సరికాదన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో పై అంశాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఈ నిబంధనను వెంటనే ఎత్తివేయాలని, కనీసం పది నిమిషాల ఆలస్యానికి అనుమతించాలని సామల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఘనంగా శ్రీలక్ష్మినరసింహస్వామి పూజలు

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలోఉన్న శ్రీలక్ష్మినరసింహ స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతీగురువారం వివిధ ప్రాంతాలనుండి,దూర ప్రాంతాల నుంచి భక్తులు వేకువజామునుంచే పెద్దఎత్తున తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. ఈఆలయంలో స్వామివారిని 21 గురు వారాలుపాటు పూజలు చేయడం వల్ల మంచి జరుగుతుందని భక్తులు ప్రగాఢ విశ్వాసం. ప్రతీ గురువారం పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి ముడుపులు కట్టి పూజలు నిర్వహించడం ద్వారా మానసిక ప్రశాంతత, కోరినకోర్కెలు తీరుతాయని పలువురు మహిళా భక్తులు చెప్పడం గమనార్హం.

వ్యవసాయాధికారి రబి పంట నమోదు, సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-బాడంగి/తెర్లాం: రేజెరు గ్రామంలో రైతుభరోసా కేంద్రాన్ని గురువారం మండల వ్యవసాయాధికారి కే. శిరీష సందర్శించి, రబి పంట నమోదు సామాజిక తనిఖీ జాబితా నీ పరిశీలించి ఈ పంట నమోదు అవశ్యకత తెలిపారు. పీఎమ్ కిసాన్ లబ్ధి పొందటానికి రైతు ఈకేవైసీ తప్పనిసరిగా మార్చ్ 31 వ తేది లోపు చేపించుకోవలని కోరారు. రైతులు తో చెరుకు సాగు యాజమాన్యం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం యాళ్ళ శ్రీను పొలం లో చెరుకు పంటని పరిశీలించి ఎఱ్ఱకుల్లు తెగుళ్ళు ఉన్నట్లు గమనించి వాటి నివారణ చర్యలు, ఏరువుల యాజమాన్యం గురించి తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ పుష్పలత, వ్యవసాయ సహాయకులు వాడాడ సాయికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్యంపై డిఐఒ అవగాహన

విశాలాంధ్ర-బెలగాం: విద్యార్థులు ఆరోగ్యం పై అవగాహన ద్వారా చాలా వరకు వ్యాధులను దరి చేరకుండా చేయవచ్చని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డా. టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన నర్సిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల కు రక్త హీనత, సీజనల్ వ్యాధులు, పరిశు భ్రత, రోగనిరోధశక్తి పలు అంశాలపై ఆరోగ్య అవగాహన కల్పించారు. రక్తహీనతను ప్రాథమికంగా ఎలా గుర్తించాలి, వాటి లక్షణాలను వివరించారు. రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉండటం వల్ల కలిగే అనారోగ్య సూచనలు వివరించి వాటి నివారణకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా లక్షణాలు గుర్తించిన కొంత మంది విద్యార్థులకు వైద్య సిబ్బందిచే హీమోగ్లోబిన్ పరీక్షలను చేయించి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు మింగించారు. వేసవికాలంలో వచ్చే అనారోగ్య లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఉష్ణోగ్రతల వలన శరీరంలో నీటి శాతం తగ్గకుండా విద్యార్థులు ఎప్పటికప్పుడు నీరు త్రాగాలని సూచించారు. అదేవిధంగా పరిశుభ్రత, రోగనిరోధశక్తి పలు అంశాలపై అవగాహన కల్పించి తద్వారా చాలావరకు రోగాలను దూరం చేయ వచ్చని సూచించారు. వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది సమన్వయంతో విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధచూపాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. వెంకట నాయుడు, సూపర్ వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట కోతలు వాయిదా వేసుకోండి

విశాలాంధ్ర-జామి : ఈనెల 17, 18, 19 తేదీల లో రాష్ట్రంలో భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో మండలంలోని మొక్కజొన్న పంట కోతలను రైతులు వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. కిరణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం రైతులకు హెచ్చరిక ప్రకటన చేశారు. మండలంలో దాదాపు 1000 ఎకరాల మొక్కజొన్న పంట పండుతోందన్నారు. ఈ పంట అంతా ప్రస్తుతం కోత దశలో ఉందన్నారు. రైతులు కోతకు సిద్ధమవుతున్న నేపథ్యంలో అకాల వర్షాలు ఇబ్బంది కలిగి స్తాయన్నారు. మండలంలోని మోకాస కొత్తవలస, భీమసింగి, జామి, అన్నమరాజుపేట, కుమరాం, విజిని గిరి, తాండ్రంగి, జామి అగ్రహా రం ప్రాంతాలలో ఈ మొక్కజొన్న సాగుచేస్తున్నారన్నారు. వర్షాల అనంతరం తీసు కోవలసిన జాగ్రత్తలను తమ సిబ్బంది ద్వారా రైతులకు సూచించడం జరుగుతుందన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకై కృషిచేయండి

అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఉద్యోగుల నివాళి

విశాలాంధ్ర-విజయనగరం: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాల నేర్పించిన అమరజీవి కీర్తిశేషులు పొట్టి శ్రీరాములు గారి 122 వ జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముప్పల గంగా ప్రసాదరావు మరియు కలెక్టర్ ఆఫీసులో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల పని చేస్తున్న ఆఫీస్ సభార్డినేట్స్ మరియు సంఘ సభ్యులు ఎస్ శ్రీనివాసరావు టి తేజ కె అప్పలరాజు ఆర్ భూలోకం సభ్యులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

పార్వతీపురం : ఆంధ్ర రాష్ట్ర అవతరణకోసం ప్రాణ త్యాగం చేసిన మహ నీయుడు పొట్టిశ్రీరాములని టిడిపి నియోజకర్గ ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ద్వారపు రెడ్డి శ్రీదేవిలు తెలిపారు.గురువారం నియోజక వర్గ టిడిపి కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ఆవిర్భానికి శ్రీకారం చుట్టి అమరజీవిగా పొట్టిశ్రీరాములు నిలిచారని కొనియాడారు. ఆంధ్రుల చిరకాల స్వప్నమైన రాష్ట్ర ఏర్పాటుకోసం ఆమరణ నిరాహారదీక్షచేసి ప్రాణత్యాగం చేసిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములని అన్నారు.ఆయన త్యాగం అజరామరం అన్నారు. ఆయన చేసిన త్యాగం మరువలేనిదని కొనియాడారు.సమాజ సేవలో నిరంతరం భాగస్వామ్యం అవుతూ సామాజిక రుగ్మతలను రూపు మాపుటకు నిరంతరం కృషి చేశారని అన్నారు. అమరజీవి అడుగుజాడలలో నడవాలని, ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, దొగ్గ మోహన్, కొల్లి తిరుపతిరావు, టీడీపి నాయకులు గర్భాపు ఉదయభాను, రెడ్డి శ్రీనివాసరావు, గొట్టాపు వెంకటనాయుడు, తాతపూడి వెంకటరమణ, బడే గౌరునాయుడు, బోను దేవీచంద్ర మౌళి, నారాయణరావు, కెంగువ సుధీర్, బంకపల్లి రవికుమార్, కోలా వెంకటరావు, సిరిపురపు భాస్కరరావు, తాన్న ప్రసాద్, గొంగాడ రామమూర్తి, చందక దేశాలు, మరిశర్ల కార్తీక్, జాగాన రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాములు త్యాగం భావితరాలకు స్ఫూర్తిదాయకం

విజయనగరంటౌన్ : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం భావితరాలకు స్ఫూర్తిదా యకమని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్. శ్రీ రాముల నాయుడు శ్లాఘించారు. గురు వారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయం తోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అమరజీవి చిత్రపటానికి కమిషనర్ తదితరులు పుష్పమాలాంకృతం

గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని వేరుపరచడం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి చివరకు ప్రాణాలను అర్పించారని అన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ప్రసాదరావు, ఈఈ శ్రీనివాసరావు, ఏసిపి అమ్మాజీరావు, టిపిఆర్ఓ సింహాచలం, మేనేజర్ ప్రసాదరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అమరజీ ఆశయ సాధన కోసం కృషి చేయండి

రోటరీక్లబ్ అధ్యక్షులు రాజు

బొబ్బిలి : అమరజీవి పొట్టిశ్రీరాముల ప్రాణ త్యాగమే ఆంధ్రరాష్ట్ర ఏర్పాటని నారాయనప్పవలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు అన్నారు.గురువారం పాఠశాలలో అమరజీవి పొట్టిశ్రీరాముల 121 వ జయంతిని నిర్వహించారు.ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. 7వ 5అరగతి విద్యార్థి మనోజ్ వేసిన పొట్టిశ్రీరాముల వేషధారణ విద్యార్థులను ఆకట్టుకుంది. అనంతరం ప్రధానోపాధ్యాయులు, రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు మాట్లాడుతూ ఆంధ్రుల ఆశయ సాధన కోసం ఆయన చేసిన ప్రాణ త్యాగం చరిత్రలో చిరస్మరణీయం అని అన్నారు. తెలుగుమాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రంకావాలని అందుకు 56 రోజులు నిరాహారదీక్ష చేసి ప్రాణాలను అర్పించిన త్యాగ ధనుడు పొట్టిశ్రీరాముల అని అన్నారు స్వాతంత్ర సమార యోధునిగా గాంధీజీ తో కలిసి పోరాటం చేశారన్నారు.విద్యార్థులు ఆయన నిస్వార్థమైన సేవానిరతిని,దేశభక్తిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భానుప్రకాష్, ఎం శ్రీనివాసరావు, రామ చంద్ర రావు, మురళి ,మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాముల జయంతి వేడుకలు

సీతానగరం: ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన మహ నీయుడు పొట్టిశ్రీరాములని సీతా నగరం మండలంలోని ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ నాయకులు కొనియాడారు.గురువారం పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని పెదభోగిలి మేజర్ పంచాయతీ ఆవరణలోని విగ్రహాన్ని శుభ్రం చేసి,పాలాభిషేకం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ఆవిర్భానికి శ్రీకారం చుట్టి అమరజీవిగా పొట్టిశ్రీరాములు నిలిచారని కొనియాడారు. ఆంధ్రుల చిరకాల స్వప్నమైన రాష్ట్ర ఏర్పాటుకోసం ఆమరణ నిరాహారదీక్షచేసి ప్రాణత్యాగం చేసిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములని అన్నారు.ఆయన త్యాగం అజరామరం అన్నారు. ఆయన చేసిన త్యాగం మరువలేనిదని కొనియాడారు.సమాజ సేవలో నిరంతరం భాగస్వామ్యం అవుతూ సామాజిక రుగ్మతలను రూపుమాపుటకు నిరంతరం కృషి చేశారని అన్నారు. అమరజీవి అడుగుజాడలలో నడవాలని, ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షులు ఆరిశెట్టి గోవిందరాజులు, జోనల్ ఛైర్మన్ ఆరిశెట్టి వెంకట సత్యనారాయణ, రీజనల్ ఛైర్మన్, జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మమ్ముల విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూర్మదాసు లక్ష్మణరావు, కూర్మదాసు శ్రీనివాసరావు, గ్రంధి శ్రీనివాసరావు, త్రినాథరావు, దేముడు, వెంకటరాజు, సత్తిరాజుతోపాటు మండలనాయకులుసాల హరిగోపాల్, కంకణపల్లి అరవింద్, రమేష్, వెంకన్న, కార్యదర్శులు వెంకటరావు,సుధారాణి, సచివాలయం సిబ్బంది, పలువురు ఆర్యవైశ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

పుస్తకాలు,పెన్నులు, బిస్కట్లు పంపిణి

మండల కేంద్రంలోని ఎం ఆర్ సి ప్రాంగణంలోగల ప్రాథమిక పాఠశాలలో (బోర్డ్ స్కూల్) గల 88మంది విద్యార్థులకు, భవిత కేంద్రంలోని ఎనిమిది మంది విద్యార్థులకు పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని పెన్నులు, నోట్ పుస్తకాలు, బిస్కెట్ పాకెట్లును వాసవీ క్లబ్ ఆధ్వర్యాన పంపిణి చేశారు. దీంతో పాటు అక్కడే ఉన్న అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు కూడా వాటిని అందజేసారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ అరవింద్,పాఠశాల హెచ్ఎం ఐ.సత్యం,ఉపాధ్యాయులు చంద్రశేఖర్,హేమలత,ఆదినారాయణ, భవిత కేంద్రం టీచర్ కృష్ణ మోహన్,అంగన్వాడి కేంద్ర టీచర్ శైలజలు పాల్గొన్నారు.

స్వభాషరాష్ట్రానికై ఆత్మార్పణకు పూనుకొన్న యోధుడు

శృంగవరపుకోట : భాష తెలియని ప్రభుత్వం కారణంగా ప్రజా కార్యక్రమాలు సరిగ్గా నిర్వ హింపబడటం లేదని గుర్తించి స్వభాష రాష్ట్రం కోసం ఆత్మార్పణకు పూనుకొన్న యోధుడు పొట్టి శ్రీరాములు అని ఎస్.కోట ఉప సర్పంచ్ మోపాడ కుమార్ గుర్తుచేశారు. ఎస్.కోటలోని మహాత్మాగాంధీ పార్కు ఆవరణలో స్వర్గీయ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో భాగంగా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు హనుమాన్ శెట్టి నానాజీ, కార్యదర్శి కేవీఎస్ మూర్తి, ట్రెజరర్ తోట శీనయ్య, వార్డు మెంబరు మజ్జి శేఖర్, ఆర్యవైశ్య ప్రతినిధులతో కలిసి అమరజీవి శ్రీరాములు విగ్రహానికి ఎస్.కోట ఉప సర్పంచ్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1937 నుంచి తెలుగు ప్రాంతాల్లో హరిజనోద్ధరణ, హరిజనుల దేవాలయ ప్రవేశం, మద్యపానాన్ని మాన్పించడం, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తీర్చడం, హిందూ-ముస్లిం ఐక్యత కోసం పాటుపడటం వంటి ఎన్నో రకాలుగా శ్రీరాములు కృషి చేశారన్నారు. ఇక క్విట్ ఇండియా ఉద్యమం జరుగుతున్న సమయంలో మహాత్మాగాంధీ పరిచయంతో శ్రీరాములు ఉద్యోగానికి రాజీనామా చేశారని, బ్రిటీష్ వారు గాంధీజీతో పాటు శ్రీరాములను నిర్బంధించి జైలుకి పంపారని వివరించారు. పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని ఆర్యవైశ్య ప్రతినిధులు భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

పట్టణ ప్రజలకు కనీస వసతులు కల్పించాలి

ప్రజా సంఘాల ఐక్య వేదిక. డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో బలిజిపేట రహదారి విస్తరణ పనులు గత తొమ్మిది మాసముల నుండీ పనులు నత్తనడకన సాగుతున్నాయని , దానితో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారని. దుమ్ము, దూళి మరియు మురుగు నీరు రహదారిపైకి రావడం వలన నిత్యం ప్రజలు నరకం చూస్తున్నారని మున్సిపల్ అధికారులు, సంబంధిత రహదారి భవనాల శాఖ అధికారులు తక్షణమే బలిజిపేట రోజు విస్తరణ పనులు పూర్తి చేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ప్రగతిశీల కార్మిక సమీక్ష జిల్లా అధ్యక్షులు తమటాల అప్పలనాయుడు, రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మమ్మం నాయుడు. లోక్సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకులు దామోదరరావు తదితరుల ఆధ్వర్యంలో తదితరుల ఆధ్వర్యంలో గురువారం రైతు సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలిజిపేట రోడ్డు విస్తరణ రహదారిని ఆనుకొని వుండే ప్రజలే కాకుండా ఆ దారిలో వచ్చే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి తక్షణమే ఈ రహదారి విస్తరణ పనులు పూర్తి చెయ్యాలని. రైతు బజారు విషయానికి వస్తే, చిన్న చిన్న పట్టణాలలో పాటు పంచాయతీలలో కూడా ఈ రైతు బజారులు వున్నాయని, 70 వేలు జనాభా వున్న బొబ్బిలి పట్టణానికి రైతు బజారు లేకపోవటం అటు రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాలకులు, అధికారులు తక్షణమే స్పందించాలి. బొబ్బిలి మునిసిపల్ పరిధిలోని ప్రజలకు త్రాగు నీరు రోజు విడిచి రోజు ఇస్తున్నారు. కాని ఒక్కొక్క సమయంలో నాలుగు ఐదు రోజుల వరకు త్రాగు నీరు ఇవ్వడం లేదుని. దానికి కారణం అధికారులు పైపులు పగిలిపోయాయని ఒకసారి భోజరాజపురం వద్ద వైర్లు కాళిపోయాయని ఒకసారి ఏవేవో కుంటి సాకులు చెబుతూ ప్రజల నుండి కులాయి బకాయిలు ముక్కు పిండి వసూల్ను చేస్తున్నారని ఆరోపించారు. సువర్ణముఖి నది నుండి పట్టణానికి త్రాగునీరు వచ్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇక రాణి మల్లమ్మ దేవి పార్క్ వద్ద వాకింగ్ ట్రాక్ కోసం గతంలో పనులు ప్రారంభించారు అది మధ్యలో

ఆగిపోయింది, తక్షణం పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులో తేవాలని కోరుతున్నాం. గత పంచాయతీ పాలనలో వేసిన రహదారులే నేటికీ దర్శనం ఇస్తున్నాయని అప్పటి నుండి ఇప్పటివరకు రిపేరు చెయ్యడం తప్ప విస్తరణ పనులు జరగడం లేదు. దానితో ప్రజలు చాలా ఇక్కట్లు పడుతున్నారు. కాబట్టి తక్షణం బజారు రహదారి మరియు కాలేజీ రహదారులను విస్తరిచాలి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పిసిసీ సభ్యులు ముప్పల శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్తలు. ఈశ్వరరావు, సిహెచ్. సత్యం, పి.అప్పల స్వామి,వి. లక్ష్మణరావు, మాజీ సైనికులు ఆర్ . కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గౌరీపురంలో పశువుల పాక దగ్ధం

రూ.50వేల ఆస్తినష్టం

విశాలాంధ్ర- శృంగవరపుకోట: ఎస్.కోట మండ లం, కిల్తంపాలెం పంచాయతీ, గౌరీపురం గ్రామంలో ఆదారి నూకరాజుకి చెందిన పశువుల పాకకు గురువారం మధ్యాహ్నం మంటలు వ్యాపించగా స్థానికుల సమాచారం మేరకు ఎస్.కోట నుండి అగ్నిమాపక సిబ్బంది హుటా హుటిన తరలివెళ్లి మంటలను అదుపు చేశారు. దీంతో పక్కనే ఉన్న వరి గడ్డి కుప్పలు, పలు పశు వుల శాలలు ఈ ప్రమాదం నుంచి బయట పడ్డా యి. ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ బి.రాము, సిబ్బంది ఆర్.వెంకటరావు, పి.వెంకటరావు, లక్ష్మణరావు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కాగా ఈ ప్రమాదంలో రూ.50 వేల ఆస్తినష్టం జరిగిందని ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ రాము వెల్లడించారు.

పొట్టి శ్రీరాములకు ఘన నివాళులు

విశాలాంధ్ర-పార్వతీపురం: స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మహనీ యులు పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా టీడీపీ నియోజక వర్గ నేత గర్బాపు ఉదయభాను ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తని కొనియాడారు.

తెర్లాం: మండలంలో ఆంధ్రరాష్ట్ర అమరజీవి జయంతి వేడుకలను గురు వారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ స్వతంత్రయోధులు, అమరజీవి 1901 మార్చి 16న కీర్తిశేషులు గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు పొట్టి శ్రీరాములు జన్మించారని, వారి పూర్వీకుల ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని కనిగిరి ప్రాంతంలోని పడమటిపల్లె గ్రామంలో జన్మించి, మొదట విద్యాభ్యాసం మద్రాసులోను, తరువాత బొంబాయిలో శాని టరీ ఇంజనీరింగులో పట్టా తీసుకోవడం జరిగిందని, కానీ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం అవతరణకు ఆమరణ నిరాహారదీక్షచేసి, ప్రాణాలర్పించి, అమర జీవియైన మహాపురుషుడని, అతడు చేసిన సేవలను స్మరించుకున్నారు.

శృంగవరపుకోట : ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర శాఖ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు నేటికీ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచినటువంటి వ్యక్తి అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది అంటే పొట్టి శ్రీరాములు చేసిన పోరాటమేనని తెలియజేశారు. చరిత్ర ఉపన్యాసకులు చల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రను , ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవైన మహాపురుషుడు పొట్టి శ్రీరాములని, భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడయ్యాడన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎం రమేష్‌కుమార్, అధ్యాపకులు కే.వాసుదేవరావు, జి.ఈరన్న, శ్రీలక్ష్మి, వలిఖాన్, పి.భాస్కర్, చల్లా శ్రీనివాసరావు, బి.సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాముల సేవలు, ప్రాణత్యాగం మరువలేనివి: ఎస్పీ

పార్వతీపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువ లేనివని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, అదనపు ఎస్పీ డా. ఓ. దిలీప్ కిరణ్ లు తెలిపారు. గురువారం పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో పొట్టిశ్రీరాములు 123 జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవలు, ప్రాణత్యాగం గురించి వారు కొనియాడారు. కార్యక్రమంలో పార్వతీపురం డి. ఎస్పిలు సుభాష్, నాగేశ్వరరావు పాలకొండ డిఎస్పీ జీవి కృష్ణా రావు , ఎస్బి సిఐ శ్రీనివాసరావు, అర్మ్ డ్ అధికారులు , పోలీస్ సిబ్బంది, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, సాతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో...

హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ మరియు సాతి స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా పార్వతీపురం సబ్ జైల్ లో హెచ్ఐవి/ఎయిడ్స్ సుఖవ్యాధులపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్/లెప్రసి) డా. శ్యామ్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ తమ జీవితాలలోనికి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉండుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని ప్రతి ఒక్కరూ నమ్మాలని సూచించారు. జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పి. బాలాజీ హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరింటెండెంట్ అప్పలనారాయణ, ఐసిటిసి కౌన్సిలర్ ఎం. కృష్ణమూర్తి, జిల్లా ఆసుపత్రి సుఖ వ్యాధి చికిత్స కేంద్రం కౌన్సెలర్ యు. రామారావు, సాతి ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ ఎస్. మేనక, టిబి యూనిట్ దినమణి పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర- కురుపాం: వైఎస్సార్ ఆశరా వారోత్సవాలు మహిళలు విజయవంతం చేయాలని ఇందిరా క్రాంతి పథకం ఎపిఎం కిషోర్ కుమార్ కోరారు. గురువారం స్థానిక న్యూకోలనీ లో వైస్సార్ ఆసరా వారోత్సవాలలో భాగంగా కురుపం మండలం లో మొదటి విడతలో బాగంగా మార్చి 14వ తేదీ నుండి 17వ తేది వరకు మహిళా సంఘాల గడప గడపకు వెళ్లి సభ్యులకు వైస్సార్ ఆసరా అమలు చేయుటకు గల ప్రధాన ఉద్దేశంను వివరించారు. రెండవ విడతలో బాగంగా 18 మార్చ్ నుండి 20 మార్చ్ వరకు స్వయం సహాయక సంఘం వారీగా వైస్సర్ ఆసరా పథకం మీద మొత్తం అవగాహన. మూడవ విడత లో బాగంగా 21,23,24 తేదీలలో గ్రామ వార్డు పరిధిలో అన్ని స్వయం సహాయక సంఘాల సభ్యులతో వైస్సర్ ఆసరా పథకం మీద సమావేశం ఏర్పాటు చేసి సభ్యులకు తెలియజేయడం. 25.03.2023 నాడు గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రస్థాయిలో వైస్సర్ ఆసరా మూడో విడత కార్యక్రమం ప్రారంభం చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో సిసి నాగేశ్వరరావు , విఓఎ లు ,మహిళలు పాల్గొన్నారు.

చెట్టు కొమ్మ విరిగి మీదపడడంతో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-బెలగాం : చెట్టు కొమ్మ విరిగి మీదపడడంతో వ్యక్తికి తీవ్రగా యాలైన సంఘ టన. గురువారం ఉదయం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జియ్యమ్మవలస మండలం కన్నపుదొర వలస గ్రామానికి చెందిన తుమరాడ యుగంధరావు కార్పెంటర్ పని చేస్తుంటాడు. గురువారం ఉదయం తన స్నేహితుని మోటార్ సైకిల్ పై బల్లంకి కార్తీక్ తో కలసి పనికి గుమ్మలక్ష్మీపురం వెళ్తుండగా పి. ఆమిటి కూడలి వద్దకు చేరుకునేసరికి రోడ్డు పక్క ఉన్న చెట్టు కొమ్మ విరిగిపడి వెనుక ఉన్న యుగంధరరావు తలపై పడడంతో మోటార్ సైకిల్ పై నుండి క్రింద పడ్డాడు. ఈసంఘటనలో యుగంధరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కార్తీక్ 108ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకొని రాగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

పూనువలస ఎంపియూపి స్కూల్ ను ఎంఈఓ పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో పూనువలస ఎంపియూపి స్కూల్‌ను గురువారం పరిశీలించిన ఎంఈఓ జే.తిర్నాధరావు. కార్యక్రమంలో స్కూల్ అసెంబ్లీ జరుగుతీరును, విద్యార్థుల అకాడమిక్ లెవెల్స్‌ను పరిశీలించి, విద్యార్థుల వర్క్ బుక్స్, హోంవర్క్‌బుక్స్ ను తనిఖీచేశారు. టీచర్స్ లెసన్ ప్లాన్ లను డైరీస్ ఇయర్ ప్లాన్‌ను తనిఖీ చేశారు. స్కూల్ రికార్డ్స్ ను, మరుగుదొడ్లను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు డిక్షనరీస్ వినియోగం ను వివరించారు.

కాలువ మరమ్మతులతో వ్యవసాయానికి సాగునీరు

చలివేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ కలెక్టరును సన్మానించిన రైతులు

విశాలాంధ్ర, పాలకొండ/పార్వతీపురం : జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వీరఘట్టం మండలంలోని చలివేంద్రి గ్రామాన్ని గురువారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. రైతుభరోసా కేంద్రం వద్ద రైతులతో ముఖాముఖిగా పలు అంశాలపై మాట్లాడారు. గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాగునీటి కాలువ మరమ్మతు అవసరం ఉందని రైతులు తెలిపారు. కాలువ మరమ్మతు చేయడం వల్ల సాగునీరు అందుతుందని, రబీపంటలు వేయుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. దీనికి సంబంధించి జలవనరులశాఖ అధికారులతో చర్చిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామంలో ధాన్యంకొనుగోలుపై ఆరా తీయగా 16,500 టన్నుల ధాన్యం గ్రామం నుంచి కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్ వివరించారు. ధాన్యంకొనుగోలుకు సంబంధించి డబ్బులు అందరి ఖాతాల్లో జమయ్యాయని రైతులు వివరించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఇతర సామగ్రి పంపిణీకి దృష్టి సారించాలని జాయింట్ డైరెక్టర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో కస్టమ్ హైర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి చెప్పారు. మంచిమనస్సుతో గ్రామానికి వచ్చారని, మీరాకతో వర్షం కురిసి వాతావరణం చల్లబడిందని రైతులు జిల్లా కలెక్టరుకు తెలిపారు. జిల్లా కలెక్టర్ రైతులతో మమేకమయ్యారు. ఈసందర్భంగా రైతులు జిల్లా కలెక్టరును దుశ్శాలువతో సత్కరించారు.

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి : డిడి సూర్యనారాయణ

విశాలాంధ్ర-కొమరాడ : గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహాల్లో విద్యార్థులపై ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు వచ్చే నెల నుండి జరగబోయే పరీక్షలకు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు సిద్ధంగా ఉండాలని అలాగే వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని పార్వతీపురం ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ బి సూర్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని పెద ఖర్జేల, ఉలిపిరి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆఫీస్ కార్యాలయంలో ఉన్న పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులు రాస్తున్న ప్రీ ఫైనల్ పరీక్షలను ఆయన పరిశీలించారు. విద్యార్థుల దగ్గర ఉన్న ఆన్సర్ సీటును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు బోర్డ్ పై పలు లెక్కలు సంబంధించిన ప్రశ్నలు వేస్తూ విద్యార్థులతో జవాబులు రాయించారు. విద్యార్థులు డిడి వేసిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పడంతో డిడి సంతృప్తి చెంది చప్పట్లు కొడుతూ విద్యార్థులను అభినందించారు. మిగిలి ఉన్న తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధన ప్రకారం విద్యార్థులకు సక్రమంగా మెనూ అమలు చేయాలని నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని సూచించారు. అలాగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులంతా అత్యధిక ఉత్తీర్ణత శాతం వచ్చే విధంగా కష్టపడే చదవాలని కోరారు. పదో తరగతి చదువుతున్న వెనుకబడిన విద్యార్థులకు సబ్జెక్టులపై భయం వీడేలా వారికి అవగాహన కల్పించాలని సిబ్బందిని సూచించారు. దీంతోపాటు ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు లక్ష్మీకాంతం వార్డెన్లు రాజారావు కృష్ణవేణి ఉపాధ్యాయులు ఉన్నారు.

పంచాయతీ పన్నుల వసూళ్ల వేగవంతం చేయాలి

డిఎల్పీఓ రాంప్రసాద్

విశాలాంధ్ర-కురుపాం: పంచాయతీ లలో పేరుకు పోయిన పన్నుల బకాయిలు వసూళ్లు వేగవంతం చేయాలని పాలకొండ డివిజన్ పంచాయతీ అధికారి జె.రాంప్రసాద్ ఆదేశించారు. గురువారం కురుపాం మేజర్ పంచాయతీ సచివాలయంలో ఇరవై సచివాలయాలు కార్యదర్శి లతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి31లోగా నిర్దేశించిన పన్నుల లక్ష్యం పూర్తి చేయాలన్నారు. మండలం లోని మరిపల్లి ,పెదగొత్తిలి ,బియ్యాలవలస లలో జరుగుతున్న స్వమిత్వ సర్వే వేగవంతం చేయాలని సూచించారు. పారిశుద్ధ్య పనులు ,త్రాగు నీరు సరఫరా పనులు సమగ్రంగా చేపట్టాలని కోరారు. కురుపాం మేజర్ పంచాయతీ ఇన్చార్జి ఈఓ కె.చంద్రశేఖర్ ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

17, 18 తేదీల్లో వర్షాలు ... రైతులు అప్రమత్తం

విశాలాంధ్ర-తెర్లాం:మండల కేంద్రం లో గురువారం తహశీల్దారు డీ. రాజేశ్వరరావు తన కార్యాలయం లో విలేకర్లు తో మాట్లాడుతూ 17,18 తేదీలలో వర్షాలు పడే అవకాసం ఉందని,రైతులు బయట అపారాలు జొన్నలు,ధాన్యం మొదలగునివి ఉన్నట్లు అయితే జాగర్తపడి తడవకుండా చూసుకోవాలనీ ప్రజలును కోరారు.వాతావరణ శాఖ ఉచ్చిన సమాచారం మేరకు వర్షాలు పడే అవకాసం ఉందని పై అధికారులు తెలిపారు అని విలేకర్లుతో తహశీల్దార్ డోల రాజేశ్వరరావు తెలిపారు.

శ్రీ చైతన్య పాఠశాలలో అమ్మకు వందనం కార్యక్రమం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పట్టణంలో రింగ్ రోడ్డు వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో అమ్మకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి వి శ్రీనివాసరావు జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుండే విద్యుత్ తో పాటుగా వినయ విధేయతలను, పెద్దలు గురువులు వృద్ధులు తల్లిదండ్రుల పట్ల గౌరవభావం పొందాలన్నారు. పెద్దలపై గౌరవ ఆదరాభిమానాన్ని చూపించినట్లయితే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి ఉత్తమ పౌరులుగా గుర్తింపు పొందుతారని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులలో మానవత్వం నైతిక విలువలు మెరుగవ్వడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు ఈ సందర్భంగా తల్లిదండ్రులను వృద్ధులను బామ్మ అమ్మమ్మ తాత గార్లకు పాదాభివందనం చేయించారు ఈ కార్యక్రమంలో పాఠశాల , వైస్ ప్రిన్సిపల్ జగదీష్, డీన్ లు సాయి కిషోర్, సత్యనారాయణ, అప్పలనాయుడు ,మరియు ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు మొక్కజొన్న రైతుల అవస్థలు

విశాలాంధ్ర-పాచిపెంట: వాతావరణం మార్పులతో కొద్దిపాటి వర్షాల జల్లులు కోరడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది అయితే ఈ ప్రాంతంలో విస్తారంగా వేసిన మొక్కజొన్న రైతులు అకాల వర్షాలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముమ్మరంగా మొక్కజొన్న పొత్తులు కోయడంతో వర్షపు జల్లులకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి ఏడాది మార్చి నెలలో ఈ ప్రాంతంలో వేసిన మొక్కజొన్న పంటలను కోసుకొని పంటలను ఇంటికి చేర్చుకుంటారు. ఈ ఏడాది లేని విధంగా 2000 ఎకరాలు పైచిలుకు మొక్కజొన్న పంటను నాటినట్లు వ్యవసాయ అధికారుల అంచనా. అనూహ్యంగా వాతావరణంలో ఏర్పడిన మార్పులతో వర్షాలు కోరడంతో పంటను కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు వాతావరణం చల్లబడటంతో ప్రజల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సచివాలయం సిబ్బందితో ఎంపీడీఓ సమీక్ష

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో పనిచేస్తున్న సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్ హాజరు తగ్గడంతో గురువారం జిల్లా అధికారులు ఆదేశాలతో ఎంపీడీవో ఎన్ రామకృష్ణ, సూపరెండెంట్ డివి అప్పారావు, ఈవోపీఆర్డి రేగిడి రాంబాబు, మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయం సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో బయోమెట్రిక్ హాజరు శత శాతం ఉండాలని, పనుల్లో పూర్తిగా అలసత్వం ప్రదర్శించవద్దని, ప్రజలకు అందుబాటులో సిబ్బంది ఉండాలని, వలంటీర్లు సచివాలయం సిబ్బందికి అన్నివేళలా అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలను, విన్నపాలను కార్యదర్శి దృష్టికి తీసుకురావాలని, సమయపాలన పాటించాలని పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూముల రీ సర్వే

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూముల రీసర్వే చేపడుతున్నామని జాయింట్ కలెక్టర్ మయూర అశోక్ పేర్కొన్నారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో నిర్వహిస్తున్న రీ సర్వేను ఆయన గురువారం తహశీల్దార్ రమణరాజుతో కలిసి పరిశీలించారు. ఈ సర్వే ద్వారా జిరాయితీ భూములతో పాటు గ్రామకంఠం, బంజరు, ప్రభుత్వ భూముల వివరాలను గుర్తిస్తామన్నారు. రైతులు భూ రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి పతివాడ అప్పన్న, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, మండల సర్వేయర్ దివ్య పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్ తనిఖీలు

విశాలాంధ్ర-పాలకొండ: నగర పరిధిలో ఉన్న శాఖా గ్రంధాలయాన్ని గురువారం సబ్‌కలెక్టర్ నూరల్ కమర్ గురువారం పరిశీలించారు. శాఖా గ్రంధాలయ పనితీరు బాగుందని, ప్రతీరోజు పాఠకులు ఎంత మంది వస్తున్నారని గ్రంధాలయ అధికారి బి. గణేష్‌బాబును అడిగితెలుసుకున్నారు. అనంతరం నగర పంచాయతీ చుట్టూ ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. అసహనం వ్యక్తం చేశారు. గ్రంధాయం, నగర పంచాయతీ చుట్టూ దుర్గంధభరితంగా ఉండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నగర పంచాయతీ సిబ్బంది పనితీరుపై మండిపడ్డారు. తక్షణమే ఈ ప్రాంతాన్ని శుభ్రపరచాలని ఆదేశించారు. ఆయనతోపాటు సీసీ రాంబాబు తదితరులు ఉన్నారు.

'ఇది పూర్తిగా అంకెల గారడి బడ్జెట్'

జనసేన నాయకులు గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా అంకెల గారడి బడ్జెట్ అని జనసేన నాయకులు గురాన అయ్యలు విమర్శించారు. ఈ బడ్జెట్‌లో అంకెలు తప్పా ఏమీ కనిపించడం లేదంటూ ఎద్దేవా చేశారు. రూ.2.79లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సంక్షేమానికి, అభివృద్ధికి పొంతన లేదన్నారు. కేవలం మద్యం రూపంలోనే ఆదాయం పెంచుకోవడం పద్దతి కాదన్నారు. ఆర్థిక క్రమశిక్షణ లేని బడ్జెట్‌ను మంత్రి బుగ్గన అసెంబ్లీలో ప్రవేశపెట్టారని విమర్శించారు. ఆదాయం ఎంతో, ఖర్చు ఎంతో చెప్పలేని పరిస్థితుల్లో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. అప్పులను ఆదాయంగా చూపించడం దారుణమన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగకరంగా లేదని విమర్శించారు. సాగు,తాగు నీటి ప్రాజెక్టు లకు తగినంత కేటాయింపులు లేవన్నారు. వ్యవసాయ రంగాన్ని చిన్నచూపు చూడటం భావ్యం కాదన్నారు..బడ్జెట్‌లో ఎక్కువ భాగం నిధులు డైరెక్ట్ బెనిఫిట్ స్కీంల కోసం కేటాయించారని, జిల్లాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని స్పష్టమవుతున్నదన్నారుకేంద్ర ప్రాయోజిత పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ "అభివృద్ధి నిల్ ,అప్పులు ఫుల్ అన్నట్లుగా వుంది" అని ఎద్దేవా చేశారు.

20న ద్విచక్ర వాహనాలు వేలం పాట

విశాలాంధ్ర- పాచిపెంట : ఈనెల 20న వివిధ సారా కేసుల్లో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలను వేలం వేస్తున్నట్లు పాచిపెంట ఎస్సై ఎంవి రమణ తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పాచిపెంట పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఈ నెల 20న 13 ద్విచక్ర వాహనాలను బహిరంగ వేలం వేస్తున్నట్లు తెలిపారు .ఆసక్తి గలవారు వేలంపేటలో పాడుకొని వాహనాలను దక్కించుకోవచ్చునని అన్నారు.

ద్వితీయ ఇంటర్ పరీక్ష కు 364మంది హాజరు

విశాలాంధ్ర-కురుపాం: ప్రభుత్వ జూనియర్ కళాశాల కురుపాం లో నిర్వహించబడినటువంటి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ హరికృష్ణ తెలిపారు. తెలుగు పరీక్షకు 383 మంది విద్యార్థులకు గాను 364 మంది విద్యార్థులు హాజరయ్యారు.. అదేవిధంగా హిందీ పరీక్షకు 22 మంది విద్యార్థులకు గాను 21 మంది విద్యార్థులు హాజరై ఉన్నారు. వీరిలో బాలురు 104 మంది, బాలికలు 281 మంది హాజరైనారు. ఈరోజు కళాశాలకు ప్రత్యేక స్క్వాడ్ బృందం పరిశీలించి నట్లు తెలిపారు.

ఇంట్లో వస్తువులు చోరీచేసిన దొంగలు పట్టి వేత

నిందితులను రిమాండ్ కు తరలింపు

విశాలాంధ్ర-గరివిడి : ఈ నెల 10 వ తేదీన పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానిక ఎస్ ఐ బి. మురళి అందించిన వివరాలివి.. పట్టణంలో హడ్ కో కాలనీకి చెందిన తమ్మిన విజయలక్ష్మి అనే ఆమె తను ఆరిలోవాలో ఉంటున్నట్లు కొండపాలెం లో ఉన్న తన ఇంట్లో తేదీ ఈ నెల 8న రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి దొంగతనం చేసినట్లు తనకు తెలిసిన పద్మ మరియు మణికుమార్ అనే వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులకు రిపోర్ట్ చేసినారు. పై విషయమై గరివిడి పోలీస్ స్టేషన్ కేసు నెంబరు 46/2023 యు/ఎస్ 457, 380 ఐపీసీ గా కేసు నమోదు చేయడం అయినది.తరువాత ఇన్వెస్టిగేషన్లో భాగంగా ఫింగర్ ప్రింట్స్ సేకరించగా షేక్ కరీం అనే వ్యక్తి ముద్దాయిగా తెలిసింది. నిన్న రాత్రి అనగా 15 -3 2023 రాత్రి మూడు గంటల 15 నిమిషాల సమయం లో కొండపాలెం జంక్షన్ వద్ద షేక్ కరీం మరియు అతని స్నేహితులైన మరో ఇద్దరినీ అరెస్ట్ చేసి స్టేషన్కు తీసుకువచ్చి విచారించగా ఒక నెల రోజుల క్రితం అటుకు కాలనీలో విజయలక్ష్మి గారి ఇంట్లో దొంగతనం చేసినట్లు వాళ్ళు చెప్పగా మీడియట్ సమక్షంలో వాళ్ళ కన్ఫ్యూషన్ స్టేట్మెంట్ రికార్డ్ చేసుకొని షేక్ కరీంతో పాటు అతని స్నేహితులైన జమ్ము ధనుంజయ, బత్తుల రాజులను అరెస్ట్ చేసి ఆ దొంగ చూపు ఎవరికన్నారో ఏంటి అని అడిగితే గైడ్ బ్రిడ్జి డౌన్ కి వెళ్లే దారిలో స్క్రాప్ షాప్ నడుపుతున్న సంతకు రత్నకుమారికి అమ్మినామని చెప్పగా ఆమె దగ్గర నుంచి ఈ దొంగ సూత్రం రికవరీ చేసుకుని షేక్ కరీం జమ్ము ధనుంజయ బత్తుల నాగరాజు మరియు నందకరత్నకుమారి గార్లను ఈరోజు రిమాండ్ కు తరలించడం అయినదని ఎస్ ఐ తెలిపారు.

వైయస్సార్ ఆసరాపై సభ్యులకు అవగాహన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని అరిగిపాలం గ్రామంలో గల గ్రామైక్య సంఘం సభ్యులకు వైయస్సార్ ఆసరా పై వి.ఓ.ఏ పద్మ గురువారం అవగాహన కల్పించారు. అదేవిధంగా వైయస్సార్ ఆసరాను అమలుచేయుట గల ప్రధాన ఉద్దేశంను అలాగే మొదట, రెండవ విడతలలో గ్రామలలోని మహిళా సంఘాల గ్రూపులకు ఎంతెంత సొమ్ము వచ్చిందన్న విషయాన్ని గ్రామ పురవీధుల్లో తిరిగి మహిళల నుదుటిన బొట్టు పెట్టి వీఓఏ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూకాలమ్మ జాతర ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: విజయనగరం ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర హడావుడి ప్రారంభమైంది. ఈ నెల 21 తేదీ వరకు అంగరంగ వైభవంగా జరిగే ఈ జాతరకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలి వచ్చి తమ మొక్కులు, ముడుపులు తీర్చుకోనున్నారు. అమ్మవారిని మొక్కుకుంటే అనుకున్న కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం. అంచెలంచెలుగా ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు అన్ని సౌకర్యాలూ కల్పించారు.

రెండో రోజు కొనసాగిన ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలో రెండో రోజు కూడా కొనసాగాయి. ఈ పరీక్షకు 19,250 మంది సాధారణ విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 18,445 మంది విద్యార్థుల హాజరై 805 మంది గైరాజరయ్యారు. ఇక ఒకేష నల్ కోర్సులు విషయానికి వస్తే 4414 మంది విద్యార్థులు హాజరు అవ్వాల్సి ఉండగా 4097 మంది మాత్రమే హాజరయ్యారు 317 మంది హాజరుకాలేదు మొత్తం గా చూసుకుంటే రెండో రోజు పరీక్షలకు 1122 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. చూచిరాతలకు పాల్పడిన ఇద్దరు విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులను నమోదు చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలు సమర్ధవంతంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తున్నామని ఆర్ ఐ ఓ ఎం సత్యనారాయణ తెలిపారు.

నాటు సారా రవాణాపై దాడులు

నాటు సారా సీజ్, ఒకరు అరెస్ట్, మరో వ్యక్తిపై కేసు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విద్యా సాగర్ నాయుడు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ యల్. ఉపేంద్ర ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టి పార్వతీపురం మున్సిపాలిటీ కృష్ణపల్లి గ్రామ సమీపంలో 120 లీటర్ల నాటు సారాతో పాటు ద్విచక్ర వాహనంను సీజ్ చేసి పార్వతీపురం మున్సిపాలిటీ పెదరెల్లి వీధికి చెందిన రాజాన. వసంత కుమార్ అలియాస్ గిన్ని అను వ్యక్తిని అరెస్ట్ చేసి, ఈ కేసుకు సంబంధించిన ఒడిషా రాష్ట్రానికి చెందిన పీడిక.ఘాసి అను వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలపడమైనది. సదరు వ్యక్తిని రిమాండ్కు తరలించడం జరిగింది. ఈ దాడుల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శపాఠశాలలో ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్ ను తనిఖీ

విశాలాంధ్ర-తెర్లాం:మండలంలో గురువారం తాసిల్దార్ డీ.రాజేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్నటువంటి ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్ ను తనిఖీ చేసారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అత్యవసర సేవలకు వైద్య సిబ్బంది కూడా శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏపీ మోడల్ స్కూల్ వారు పాల్గొన్నారు.

సంచార పశు ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సంచార పశు వైద్య సేవల పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-వేపాడ : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంచార పశు ఆరోగ్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ శృంగవరపుకోట ఏరియా సహాయ సంచాలకులు డాక్టర్ బి చలపతిరావు కోరారు. గురువారం నీలకంఠ రాజపురం రైతు భరోసా కేంద్రం పరిధిలోని చినగుడిపాల గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరంతో పాటు,సంచార పశు వైద్య సేవలను, పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ ద్వారా 1962 నెంబర్కు ఫోన్ చేస్తే సకాలంలో రైతు వాకిట్లోకి సంచార వాహనము ద్వారా సిబ్బంది వచ్చి మెరుగైన అత్యవసర సేవలను అందజేస్తారని రైతులకు సూచించారు. అలాగే ఉచిత వైద్య శిబిరం ద్వారా 105 పశువులకు ఉచితంగా తనిఖీలు జరిపి మందులను పంపిణీ చేశారు. 40 పాడి పశువులకు గర్భకోసవ్యాధులకు చికిత్సలు,15 పశువులకు సాధారణ చికిత్సలు,50 లేగ దూడలకు ఏలిక పాముల నివారణ మందులను పంపిణీ చేశారు.అనంతరం రైతులకు పశువిజ్ఞానబడి కార్యక్రమాన్ని నిర్వహించి పలు సూచనలు సలహాలు అందజేసి, ఖనిజ లవణాల మిశ్రమం ప్యాకెట్లను, మందులను, ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే ఈ నెలాఖరులోగా పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధకటీకాల కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ బి సింహాచలం నాయుడు, స్థానిక సర్పంచ్ బోజంకి రాము నాయుడు, విశాఖ డైరీ సూపర్వైజర్ నాయుడు బాబు, వేతన కార్యదర్శి సీతారామ మూర్తి రాజు, బానాది, కె.ఆర్ పేట ఏ హెచ్ ఏ లు సతీష్, కాంతారావు ,గోపాలమిత్ర బి సింహాద్రప్పడు, విశాఖ డైరీ సిబ్బంది కన్నం నాయుడు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా బంగారమ్మ తల్లి తీర్థ మహోత్సవాలు

విశాలాంధ్ర-జామి: మండలంలోని తాండ్రంగి గ్రామ దేవత శ్రీ బంగారమ్మ తల్లి తీర్థ మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి స్థానికులు తెల్లవారుజాము నుంచే పసుపు కుంకుమలతో పూజా కార్యక్రమాల్లో నిర్వహించారు. భారీ మందుగుండు సామానుతో బాణసంచా కాల్చి ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే మధ్యాహ్నం రెండు వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఎడ్లబల్ల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు 15 జట్ల నుంచి ఎడ్ల బళ్ళు పాల్గొన్నాయి. విజేతలకు గ్రామ పెద్దలు కరక దశరథ్, వేచలపు విజయ్ కుమార్ తదితరుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అలాగే రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గతము కన్నా ఈ ఏడాది అత్యంత వైభవంగా అమ్మవారి తీర్థం జరగడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ పండుగ నిర్వహణ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు సీతారాం, బీల వెంకట్రావు, గేదెల శ్రీను, గ్రామంలోని యువత పాల్గొన్నారు.

టిడిపి నేత రామునాయుడుకు అంతిమ వీడ్కోలు.

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సొంపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,రాజకీయ కురువృద్దులు జాగరపు పెదరామునాయుడు (87) కొంతకాలంగా అనారోగ్యంతో భాదపడుతూ ఆయన కుమార్తె ఇంటి వద్ద చికిత్స పొందుతూ సోమవారం నాడు తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే.తండ్రి మరణ వార్త తెలుసుకొన్న కుమారుడు అమెరికా నుండి రావడం ఆలస్యం కావడంతో కీ.శేజాగరపు పెదరామునాయుడు పార్థివ దేహాన్ని మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుమ అంతిమవీడ్కోలు పలుకుతూ అంత్యక్రియలు గురువారం జరిగాయి. ఈ అంతిమయాత్రలో పాల్గొన్న శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యానిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ లు కన్నీటిపరవంతమై కీ.శే.జాగరపు పెదరామునాయుడు పార్థవదేహానికి పూలమాలలు వేసి,తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అశ్రు నయనాలతో శ్రద్ధాంజలి ఘటించారు.పార్టీకి వెన్నంటూ ఉండి ఎన్నో సేవలను అందించిన జాగరపు పెదరామునాయుడు ఇకలేరన్న మాట తెలుగుదేశం పార్టీకి తీరని లోటు,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి,వారి కుటుంబసభ్యులను ఓదార్చి,ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ అంతిమయాత్రలో వేపాడ మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ,టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, ఎల్.కోట, వేపాడ, మండలాల్లోని టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి రామునాయుడు పార్థవదేహానికి పూలమాలలు వేసి, పార్టీ జెండాను కప్పి నివాళులర్పించి తుదివీడ్కోలు పలికారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

లింగ వివక్షను రూపుమాపాలి
రక్త హీనతను అధిగమించాలి
జంక్ ఫుడ్ కు దూరంగా ఉండండి
జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ

విశాలాంధ్ర-పూసపాటి రేగ: రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి సాధించాలంటే బాల్య వివాహాలు నిర్మూలించాలని సామాజిక, పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ (ఎస్బీసీసీ) జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ అన్నారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సూచనలతో గురువారం పూసపాటిరేగ మండలంలోని చింతపల్లి గ్రామంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాల నిర్మూలన, లింగ వివక్ష, రక్తహీనత, పౌష్టికాహారం,జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు, ఉన్నత లక్ష్యాలు తదితర అంశాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రం సుస్థిర అభివృద్ధి సాధించాలంటే బాల్య వివాహాలు, రక్తహీనత వంటి వాటిని అరికట్టాలన్నారు. రాష్ట్రంలో బాల్యంలోనే గర్భందాల్చిన వారిలో 59శాతం మంది మహిళలు కేవలం రక్తహీనతతో మరణిస్తొన్నారని వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 112 నంబరుకు సమాచారం అందించాలన్నారు. ప్రతిరోజు మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనత రాకుండా కాపాడుకోవచ్చన్నారు. రక్తంలో ఇనుము లోపించిన, హీమోగ్లోబిన్ 12 శాతం కంటే తక్కువ ఉన్న రక్తహీనతగా గుర్తెర గాలన్నారు. హీమోగ్లోబిన్ 12 శాతం మించి ఉండాలన్నారు. జంక్ ఫుడ్ గురించి మాట్లాడుతూ పానీపూరి, పిజ్జా, బర్గర్ వంటిలో టేస్టింగ్ సాల్ట్ పదార్థం వాడుతున్నారని దాని వల్ల కాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందన్నారు. అందువల్లనే చైనా, జపాన్ దేశాలు టేస్టింగ్ సాల్ట్‌ను నిషేధించాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి.శశికళ, ఎస్. ఉమామహేశ్వరరావు, టి.శ్రీనివాస్ లతో పాటు పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు జి.పుష్ప వాణి, వెంకటలక్ష్మీ, పెంటమ్మ తదితర ఉపాధ్యాయులు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.